**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15.04.2018.**

# సీనియర్ సిటిజన్స్ జిల్లా స్థాయి నాయకత్వ శిక్షణ శిభిరం ప్రారంభం

## *ముఖ్య అతిధిగా హాజరైన నగర పోలీస్ కమీషనర్ గారు*

కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ జిల్లా స్థాయి నాయకత్వ శిక్షణా శిభిరం ప్రరంభోత్సవ కార్యక్రమానికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరు కావడం జరిగింది.

ది.15.4.18న ఉదయం పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి నందు కామినేని హాస్పటల్స్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిధిలుగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ పి.ఆర్. రాజీవ్ గారు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ వృద్దులకు పోలీస్ శాఖ తరపు నుండి సహాయ సహకారం అందించాలనే దృఢ సంకల్పంతో ప్రతి పోలీస్ స్టేషన్‌లో "వృద్దమిత్ర" సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే వృద్దులపట్ల వెంటనే స్పందించి, వారికి కావలసిన సహాయం చేయడం జరుగుతోందన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో వృద్దమిత్ర ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి వృద్దుల సమస్యలను పరిష్కరించడం, వృద్దులలో మనోస్థైర్యాన్ని నింపి వారు ఎదురొంటున్న సామాజిక సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేకునేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించి భవిష్యత్తులో ఇంకా మెరుగైన కార్యక్రమాలు విజయవాడ పోలీస్ శాఖ నిర్వహించి, వారికి అండగా నిలుస్తుందన్నారు. వృద్దుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫోరం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియర్ సిటిజన్స్‌లో స్ఫూర్తిని మరియు మనోస్థైర్యాన్ని నింపడానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది, ఇందులో భాగంగా వృద్దమిత్ర కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అమ్మ ప్రేమ ఆధరణ సేవా సంస్థకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మోతుకూరి వెంకటేశ్వరరావు గారు వ్యవహరించగా, కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేష్స సహాయ కార్యదర్శి శ్రీ శిశినం శ్రీరామచంద్రమూర్తి గారు స్వాగతోపన్యాసం చేశారు. అలాగే కృష్ణాజిల్లా వృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీ ఎ.వి.డి. నారాయణ గారు, మనో విజ్ఞాన విశ్లేషకులే డా॥ శ్రీ టి.కృష్ణకుమారి గారు, కామినేని హాస్పటల్ వైద్యులు డా॥ శ్రీ రావిపాటి శ్రీనివాస్ కుమార్ గారు మరియు పలువురు సీనియర్ సిటిజన్స్ ఈ కార్యక్రమానికి హాజరవడం జరిగింది.

ఒక రోజు పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించిన చట్టాలు, ఆస్థులు మరియు ప్రాణ రక్షణ, న్యాయ సేవలు, వృద్దులకు సంబంధించి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, వృద్దాప్యంలో వచ్చే వ్యాధులు, నివారణ, ఆరోగ్య పరిరక్షణ మరియు వివిధ అంశాల గురించి చర్చించి అవగాహన కలిగించడం జరుగుతోంది.

--xx--